TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com
అనునిత్యం అక్షరసత్యం



విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 295 | ఆదివారం 19 - 01 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6 /-


# విధులకు గైర్హాజరై, విహార యాత్రకు ఉపాధ్యాయులు

## బాధ్యతా రాహిత్యంపై విమర్శలు




**జనం వెలుగు, బాల్కొండ:–** సమాజంలో ఉన్నత స్థాయిలో బాధ్యతలను నిర్వహించే ఉపాధ్యాయులే తమ విధులను విస్మరించి విహార యాత్రలకు వేళ్ళడం వివాదాస్పదమవుతోంది. ఈ నెల 11 నుండి 17 వరకు వచ్చిన సంక్రాంతి సెలవులను పురష్కరించుకుని ముప్కాల్ ప్రభుత్వ పాఠశాలకు సంబందించిన విద్యార్థులను తీసుకుని కొందరు ఉపాధ్యాయులు విహార యాత్రకు బయలు దేరి18న (శనివారం) వరకు రాలేక పోగా విధులకు హాజరుకావాల్సిన ఆ పాఠశాల ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరైనారు. ఈ నెల 17 వరకు సంక్రాంతి సెలవులున్నందున విహార యాత్రకు వెళ్ళిన ఉపాధ్యాయులు ఈ నెల 18 న విధులకు హాజరు కావలసి ఉన్నప్పటికి, ఆ ఉపాధ్యాయులు విధులకు హాజరు కాలేక పోయారు. విహార యాత్రకు వెళ్ళాల్సిన ఉపాధ్యాయ బృందం జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతి తీసుకోవాల్సి ఉన్నప్పటికి ఆ అధికారి అనుమతి లేకుండానే విహార యాత్రకు బయలు దేరినట్లు సమాచారం. పదవతరగతి చదువుతున్న విద్యార్థులతో కలిసి విహార యాత్రకు వెళ్ళిన విషయం స్థానికంగా చర్చనీయాంశమైంది. పదవ తరగతి విద్యార్థులకు మార్చి నెలలో పరీక్షలను ప్రభుత్వం నిర్వహించనున్నందున వారి సిలబస్ పూర్తి చేయాల్సిన బాధ్యత విహార యాత్రకు బయలు దేరిన ఉపాధ్యాయులకు సమాచారం లేదా అన్నట్లు తెలుస్తోంది. గురుతర బాధ్యతలను కలిగి ఉన్న ఉపాధ్యాయులకు పదవ తర గతి విద్యార్థులకు పరీక్షల సమాచారం లేకపోతే ఎలా అని పలువురు పలు విధాలుగా విమర్శిస్తున్నారు.

## విద్యార్థులపై ప్రభావం

ఉపాధ్యాయుల గైర్హాజరుతో పాఠశాల తరగతులలో విద్యా బోధనలు నిలిచిపోవడం వలన విద్యార్థుల విద్యా కార్యక్రమాలు ఆలస్యం కావడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇప్పటికే విద్యావ్యవస్థపై నిరాశవ్యక్తం చేస్తున్న పలువురు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నారు. "విద్యార్థుల భవిష్యత్తు"ను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. కానీ ఇలాంటి నిర్లక్ష్యపూర్వక వైఖరి విద్యార్థుల మీద ప్రతి కూల ప్రభావం చూపుతుంది అని పలువురు ఆరోపిస్తున్నారు.
"ఉపాధ్యాయుల బాధ్యతారాహి త్యాన్ని ఉపేక్షించకూడదు. సమగ్ర విచారణ చేపట్టి, ఇలాంటి చర్యలను నివారించడానికి కఠిన చర్యలను చేపట్టాలని" అని వారు డిమాండ్ చేస్తున్నారు. దేశంలో ఏ వ్యవస్థ పని చేసిన చేయక పోయినా ఒక్క విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉంటే ఆ దేశ వ్యవస్థ పటిష్టంగా ఉన్నట్లేనని పలువురు తమ తమ భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

## విద్యాశాఖ చర్యలపై ఆశలు

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటారని స్థానికులు ఆశిస్తున్నారు. పాఠశాల స్థాయిలో క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, ఉపాధ్యాయులపై అనుచిత చర్యల పునరావృతం చెందకుండా చర్యలు తీసుకోవడం అవసరమని ప్రజలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైన గురుతర బాధ్యతలను నిర్వహిస్తున్న ప్రధానోద్యాయుడుని వివరణ కోరగా శనివారం వచ్చి విధులకు హాజరైనామని పత్రికలకు తప్పుడు సమాచారం ఇచ్చాడంటే, సమాజాన్ని తీర్చి దిద్దాల్సిన బాధ్యతలను ఎలా మోస్తాడో ఆ గురుతర బాధ్యతలు కలిగిన వ్యక్తికే తెలియాల్సిన అవసరం ఉంది.

# కొత్త రేషన్ కార్డుల మంజూరుకు రంగం

**జనం వెలుగు, హైదరాబాద్, జనవరి 18:–** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల మంజూరుకు రంగం సిద్ధమవుతోంది. ఈనెల 26వ తేదీ నుంచే ఈ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈలోపే అర్హులను గుర్తించే దిశగా సర్కార్ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవలనే మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. ఇందుకు అనుగుణంగా. జిల్లాల వారీగా కొత్త కార్డులకు ఎవరు అర్హులుగా ఉన్నారనే దానిపై పౌరసరఫరాల శాఖ కసరత్తు చేపట్టింది. ఈ మేరకు ప్రాథమిక వివరాలతో కూడిన జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఎంతో కాలంగా కొత్త కార్డుల కోసం ఎదురుచూస్తున్నాయి. ప్రజాపాలన కార్యక్రమంలో అనేక మంది దరఖాస్తులు ఇచ్చారు. నిర్ణీత ఫామ్ లో కాకుండా తెల్ల కాగితంపైనే రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ ఇచ్చారు. అయితే వీటి విషయంలో సర్కార్ నుంచి అధికారికంగా క్లారిటీ రాలేదు. అయితే తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాల్లో మాత్రం. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా జారీ చేయాలని నిర్ణయించింది. దీంతో సరికొత్త పద్ధతిలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ కానుంది.గత కొద్ది రోజుల కిందటే రాష్ట్రవ్యాప్తంగానూ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సేకరించారు. అయితే ఈ వివరాల ఆధారంగా పౌరసరఫరాల శాఖ ప్రాథమిక జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిసింది. దాదాపు 6 లక్షలకుపైగా కుటుంబాలు కొత్త కార్డులకు అర్హమైనవిగా గుర్తించింది. ఈ జాబితాలు ఇప్పటికే జిల్లాలకు చేరినట్లు తెలిసింది. పౌరసరఫరాల శాఖ సిద్ధం చేసిన ప్రాథమిక జాబితాలను జిల్లా అధికారులు పరిశీలిస్తారు. గ్రామాలవారీగా లిస్టులను పంపుతారు. ఈ జాబితాలను గ్రామసభల ముందు ఉంచుతారు. పట్టణాల్లో అయితే బస్తీ సభల్లో ఉంచుతారు. ఇక్కడ లిస్ట్ ను చదివి వినిపించి. ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత తుది జాబితా ఖరారవుతుంది. ఈ ప్రక్రియ జనవరి 20 నుంచి ప్రారంభం కానుంది. ఆ తర్వాత ఈ లిస్టులను జిల్లా కలెక్టర్లకు చేరుతాయి. కలెక్టర్లు పంపే లిస్ట్



ఆధారంగా పౌరసరఫరాల శాఖ కొత్త కార్డులను మంజూరు చేస్తుంది. ఈ ప్రక్రియ జనవరి 26న నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు మార్పు చేర్పుల దరఖాస్తులను ఆమోదించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. పెళ్లి అనంతరం పుట్టింటి కార్డులో పేరు తొలిగించి, అత్తింటి కార్డుల్లో పేర్లు జోడించాలని దరఖాస్తు చేసుకున్నారు. వీటి విషయంలో కూడా సర్కార్ నిర్ణయం తీసుకోనుంది. మరోవైపు రేషన్ కార్డుల డిజైన్ సైతం మారనుంది. గతంలో ఎలక్ట్రానిక్ రూపంలో కార్డులు జారీ చేశారు. ప్రస్తుతం రీడిజైన్ చేసి ఫిజికల్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తెలుస్తోంది.

## టిపిటిఎఫ్ గోడ ప్రతులు డైరీ ఆవిష్కరణ



**జనం వెలుగు, నిజామాబాద్:–** నిజామాబాద్ కేంద్రంలోని వెంగళరావు నగర్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం ఆవరణలో శనివారం గోడుప్రతులను,డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రెహానా పర్వీన్ మాట్లాడుతూ, నాణ్యమైన గుణాత్మకమైన విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడం ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. బాధ్యతలకు నిలబడు హక్కులకై కలబడు అనే నినాదంతో గత ఏడున్నర దశాబ్దాల కాలంగా విద్యారంగా అభివృద్ధికి సూచనలు సలహాలు ఇస్తూ సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అనేక విజయాలు సాధించిన టీ పి టీ ఎఫ్ కు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులను కార్మాన్ ముఖులను చేయుటకు టీ పిటిఎఫ్ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిశాత్, తెలుగు పండితులు దయావార్ నాగేష్, ఎస్ జి టి ఆరిఫ్ బేగ్, మహమ్మద్ సనవుద్దీన్, రజియా బేగం, ఈశ్రత్ జాబిన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా

**జనం వెలుగు, నిజామాబాద్, జనవరి 18:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర అధికారిక కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నందున ఈ నెల 20వ తేదీ సోమవారం రోజున జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. తిరిగి జనవరి 27వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## మహిపాల్ రెడ్డి విగ్రహానికి నివాళులు



**జనంవెలుగు, భీంగల్:–** శనివారం రోజున స్వర్గీయ మహిపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా భీంగల్ మండలం పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు ఆర్మూర్ లో గల మహిపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలతో అలంకరించి అక్కడి నుండి మహిపాల్ రెడ్డి స్వగ్రామమైన చౌటుపల్లి కి బయలుదేరి గాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏలేటి అన్నపూర్ణమ్మ, ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, భీంగల్ పట్టణ అధ్యక్షుడు కనికరం మధు, సంధ్యా రాజ్, బండారి లక్ష్మణ్, బండారి నరేందర్, నీలం గంగాధర్, బిజీ మోహన్, రాగి అజయ్, రాగి నవీన్ పాల్గొన్నారు.

## నిరంతర ప్రక్రియగా సంక్షేమ పథకాల అమలు

### అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు వర్తింపు
### కలెక్టర్లతో వీ.సీలో మంత్రులు, సీ.ఎస్ వెల్లడి
### ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారు గ్రామ సభలలో అర్జీలు సమర్పించవచ్చని స్పష్టీకరణ




**జనంవెలుగు, నిజామాబాద్, జనవరి 18:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి వర్తింపజేస్తామని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. శనివారం రాత్రి రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతర ప్రక్రియగా అమలు చేయడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆయా పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని గుర్తు చేశారు. వాటికి సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామంలో అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని అన్నారు. ఇంకనూ ఎవరైనా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం దరఖాస్తు చేసుకోనట్లయితే, అలాంటి వారు కూడా ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ సభలలో కూడా అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. వీలుపడని వారు ప్రజాపాలన సేవా కేంద్రాలలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలిస్తూ, అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వం ఆయా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తుందని మంత్రులు స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అనుమానాలకు లోను కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా రేషన్ కార్డులు, ఇతర పథకాల కోసం తెల్ల కాగితాలపై వచ్చిన దరఖాస్తును సైతం పరిశీలించి, అర్హులకు ప్రయోజనం చేకూరుస్తామని వెల్లడించారు.

అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి కూడా సంక్షేమ పథకాలు వర్తింపజేసే కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతూనే వుంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇటీవల జరిపించిన సామాజిక, ఆర్థిక సర్వేలోనూ రేషన్ కార్డులు అవసరం ఉన్న కుటుంబాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. తమకు ఆహార భద్రత కార్డు రాలేదని ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, ఇతర పథకాలు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు. ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునే వారి నుండి అర్జీలు స్వీకరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు మంత్రులు, సీ.ఎస్ సూచించారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు తావు లేకుండా గ్రామ సభలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీ ఎస్ ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటు

### ప్రస్తుతమున్న 97 డిపోలు బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు
### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**జనంవెలుగు, హైదరాబాద్ జనవరి 18–** రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న 97 డిపోలు, బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ బస్ భవన్ లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. కొత్త డిపోలు, బస్ స్టేషన్ లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని. అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఒకవైపు కొత్త బస్సులను కొనుగోలు చేస్తూనే. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు.బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.